# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు పత్రిక

సంపుటి :02    సంచిక :53    మంగళవారం    18-11-2025    పేజీలు:4    వెల:2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## చలిలో ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి.



ప్రజల భద్రతే పోలీస్ లక్ష్యం...

కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి...

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట నవంబర్ 17 :- శీతాకాలం సందర్భంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగిందని ఉదయం వేళల్లో మంచు కురుస్తున్నందున వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని, పొగమంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించకపోవడం వలన ప్రమాదలు జరిగే అవకాశం ఉన్నది కాబట్టి చలిలో ప్రయాణం కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురి కావచ్చు కావున వాహనదారులు రోడ్లపై ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లవారుజామున చలి ప్రభావం, పొగమంచు ఎక్కువగా ఉంటుంది కావున అత్యంత అప్రవ-ుత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు లైటింగ్ కండిషన్ చూసుకోవాలి, తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలి, పాటలు మ్యూజిక్ పెట్టుకోవద్దు, ఓవర్ టేక్ చేయొద్దు, కచ్చితమైన మార్గంలో ఒకే లైన్ లో వాహనం నడపాలి, పదే పదే లైన్ క్రాస్ చేయొద్దు, ఇండికేటర్ ను వెయ్యాలి, వాహనాల మధ్యలో దూరం పాటించాలి, హారన్స్, వాహన శబ్దాలను గుర్తించాలి, ఇతర వాహన డ్రైవర్ లను ఇబ్బంది పెట్టకుండా అనుసరించాలి, రోడ్లపై పరిస్థితులు గమనించాలి అని కోరారు. సురక్షితంగా ప్రయాణించి గమ్యం చేరుకావాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

ద్విచక్ర వాహనదారులు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.
2. హై-బీమ్ వాడకండి, లో-బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి.
3. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి.
4. రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలి.
5. సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్త పడాలి ఎ రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది.
6. టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలి.
7. రాత్రి/తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఈ సమయాల్లో పొగమంచు తీవ్రత ఎక్కువ.
8. గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుంది.

కార్లు, పెద్ద వాహనాల డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. ఫాగ్ ల్యాంప్స్ లేదా లో-బీమ్ లైట్లు మాత్రమే వాడాలి.
2. వేగం తగ్గించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి.
3. ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే 3%-%4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి.
4. డిఫాగర్ ఉపయోగించాలి / విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి.
5. హాజర్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలి.
6. పొగమంచు లేదా కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయవద్దు.
7. లైన్ మార్కింగ్‌లు, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలి...
8. వైపర్స్, లైట్లు, బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలి...
9. సడన్ బ్రేకులు లేదా మలుపులు వద్ద వేగాన్ని నివారించాలి...

ఎక్కడికైనా వెళ్లేటప్పుడు ముందుగానే ప్రయాణం ప్రారంభించండి, తొందరపడొద్దు. హెడ్లైట్లు శుభ్రంగా ఉంచండి. రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి. విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే, సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి...

## కార్తీక మాసం చివరి సోమవారం దేవాలయాలకు పోటెత్తిన భక్తజనం





క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 17 ( గురునాథం జిల్లా బ్యూరో) :- కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో కోదాడ పట్టణంలోని దేవాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, రామాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, రంగన్న స్వామి దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు జ్యోతులు వెలిగించి, దీపారాధన చేసి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్న ఆలయంలో దేవాలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## హుజూర్ నగర్ తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన బండ కవిత



క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ నవంబర్ 17 :-
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహసీల్దార్ గా బండ కవిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హుజూర్ నగర్ డివిజన్ లోని గరిడేపల్లి మండల తహసిల్దార్ గా పనిచేస్తున్న బండ కవిత ను డిప్టేషన్ పై హుజూర్ నగర్ తహసిల్దారుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె హుజూర్ నగర్ తహసీల్దార్ (ఎఫ్.ఎస్ సి)గా పదవి బాధ్యతలు చేపట్టారు.

## ఆదిత్య స్కూల్ నందు జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోదాడ ఎంఈఓ, ఎస్ఐ.





క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 17 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలను స్కూల్ కరస్పాండెంట్ కొండపల్లి హైందవి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సలీం షరీఫ్ మరియు కోదాడ టౌన్ ఎస్సై సుదీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదిత్య స్కూల్ నందు విద్యార్థుల వేషధారణ చాలా అద్భుతంగా అలరించాయని వివిధ వృత్తులకు సంబధించిన వారి వేషధారణలు విద్యార్థుల చేత వేయించడం చాలా బాగుందని దానిలో భాగంగానే దుస్తులను కుట్టే దర్జీ వేషధారణ మరియు వివిధ రంగాలకు చెందిన పోలీస్ , ఆర్మీ, వేషధారణలు విద్యార్థుల చేత వేయించి సామాజిక చేతి వృత్తుల ప్రతిభను విద్యార్థులకు చూపించడం వారి విధివిధానాలను జీవనశైలిని చూపించడం ద్వారా విద్యార్థులకు వారిపై అపారమైన గౌరవం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.


## తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో భారీ మార్పులు..



తెలంగాణలో డిసెంబర్ మొదటి వారం లోపే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిలో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తన సోదరుడు రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వడానికి రాజీనామా చేసే అవకాశం ఉంది. మరో ముగ్గురు మంత్రులు (ఒక మహిళా, ఒక బీసీ, ఒక ఓసీ) కూడా తప్పుకోవచ్చని ప్రచారం. కొత్తగా బి. మహేష్ కుమార్ గౌడ్, ఆది శ్రీనివాస్, విజయశాంతి వంటి వారికి కేబినెట్లో స్థానం దక్కే అవకాశం ఉంది. సామాజిక న్యాయం పాటించడం, అసమ్మతిని అదుపు చేయడం ఈ మార్పుల వెనుక ప్రధాన రాజకీయ ఉద్దేశాలుగా చెప్పుకోవచ్చు. రేవంత్ రెడ్డి సర్కార్ మరోసారి మంత్రివర్గ మార్పులు, విస్తరణ చేయనున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో పెద్ద ఎత్తున మార్పులు చేయబోతున్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్ మొదటి వారం లోపే ఈ రాజకీయ ప్రక్రియ పూర్తికావచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ మార్పులు పరిపాలన మెరుగుపరచడానికి మాత్రమే కాదు.. పార్టీలో ఉన్న అసంతృప్తులను చల్లార్చడానికి.. సామాజిక వర్గాల మధ్య సమతుల్యత పాటించడానికి చేసే వ్యూహాత్మక అడుగుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే మూడు సార్లు మంత్రి వర్గ విస్తరణ జరగ్గా.. నాలుగోసారి మంత్రి వర్గంలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

# రాజమౌళి పాత ట్వీట్ వైరల్



మహేష్ బాబు, రాజమౌళి చిత్రం 'వారణాసి' గ్లోబ్ ట్రూటర్ ఈవెంట్‌లో దర్శకుడు రాజమౌళి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. "దేవుడంటే నమ్మకం లేదు" అని, "సినిమాను హనుమంతుడు చూసుకుంటాడని నాన్న చెప్పినప్పుడు కోపం వచ్చింది" అని చెప్పడంతో ట్రోల్స్ పెరిగాయి. దీనికి తోడు 2011లో "రాముడు అంటే ఇష్టం లేదు, కృష్ణుడే ఇష్టం" అంటూ ఆయన చేసిన పాత ట్వీట్ మళ్లీ వైరల్ అవుతోంది. హిందూ దేవతలపై వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ నెటిజన్లు రాజమౌళిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు సినీ పరిశ్రమని గ్లోబల్ లెవల్‌కి తీసుకెళ్లి ఆస్కార్ అవార్డు సైతం అందుకున్నాడు దర్శక ధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి . తన సినిమాలేవో తాను తీసుకుంటూ వివాదాలకు దూరంగా ఉంటాడు జక్కన్న. అందుకే సినీ ఇండస్ట్రీలో అందరూ ఆయన్ని అభిమానిస్తారు. ఇతర విషయాలేవీ పట్టించుకోకుండా తన సినిమాలపై మాత్రమే దృష్టి పెట్టి ఎప్పుడూ కూల్‌గా, ప్రశాంతంగా కనిపిస్తారు. కానీ మహేష్ బాబు %-% రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న "వారణాసి" సినిమా గ్లోబ్ ట్రూటర్ ఈవెంట్‌లో ఆయన చేసిన ఒక వ్యాఖ్య మాత్రం పెద్ద వివాదాన్ని రేపింది. ఈ ఈవెంట్‌లో మాట్లాడుతూ, "నాకు దేవుడు అంటే నమ్మకం లేదు", "సినిమాను హనుమంతుడు చూసుకుంటాడని నాన్న చెప్పినప్పుడు నాకు కోపం వచ్చింది. ఇదేనా చూసుకోవడం అంటే" అని రాజమౌళి చెప్పిన మాటలు సోషల్ మీడియాలో హీట్ పెంచేశాయి. ఈ వ్యాఖ్యలను కొందరు తన వ్యక్తిగత విశ్వాసం అని భావించినప్పటికీ, మరికొందరు మాత్రం అతడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ విపరీతంగా ట్రోలింగ్‌కి పాల్పడుతున్నారు. ఓ నాస్తికుడిగా ఫీలవ్వడం నీ వ్యక్తిగతం%౫% కానీ హిందూ దేవతలపై కామెంట్ చేయడం ఎందుకు అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇంకొంత మంది "నీ సినిమాలకు హిందూ పురాణాలే బేస్%౫% ఇప్పుడు వాటినే విమర్శించే ధైర్యం ఎలా వచ్చింది?" అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదం ముగియకముందే రాజమౌళి మరో వివాదంలో చిక్కుకున్నారు. గతంలో ఆయన చేసిన ట్వీట్‌ని స్క్రీన్ షాట్ తీసి నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. 2011లో ఒక అభిమాని సోషల్ మీడియా వేదికగా రాజమౌళికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపగా రాజమౌళి ఇచ్చిన సమాధానం ఇప్పుడు మళ్లీ ట్రోలర్స్‌కి టార్గెట్‌గా మారింది. "థాంక్యూ%౫% కానీ నాకు రాముడు అంటే ఎప్పుడూ ఇష్టం లేదు. అన్ని అవతారాల్లో కృష్ణుడే నాకు ఇష్టం." అని ఆయన సమాధానమిచ్చారు. అప్పుడు పెద్దగా చర్చకు రాని ఈ ట్వీట్ ఇప్పుడు మళ్లీ ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలకు అనుసంధానించి ఈ పాత ట్వీట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ జక్కన్నపై విమర్శల దాడి పెంచుతున్నారు. "రాముడిని ఇష్టపడని నువ్వు రామాయణం, మహాభారతం కథలపై సినిమాలు తీసి సంపాదించడం ఏంటి?" అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. రాజమౌళి దేవతలపై వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తపరచడం తప్పు కాదని కొందరు భావిస్తున్నా, నెటిజన్లలో ఓ వర్గం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. రాముడు ఇష్టం లేకపోతే రామాయణం మీద సినిమా చేయడానికి ఎందుకు ఆసక్తి, పురాణ కథలతో డబ్బు సంపాదిస్తావ్%౫% కానీ దేవుడి గురించి కామెంట్ చేస్తావ్? ఇదేం డబుల్ స్టాండర్డ్?, నాస్తికుడైతే సర్దుకుపోతాం%౫% కానీ పబ్లిక్‌గా దేవతల్ని దిగజార్చడం ఏంటి జక్కన్నా?... అంటూ సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. మరి ఈ విమర్శలపై రాజమౌళి ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.



సినిమా పైరసీపై హైదరాబాద్ పోలీసులు తీసుకున్న చర్యలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడి అరెస్ట్ తో చిత్ర పరిశ్రమకు ఊరట లభించిందన్నారు. తెలంగాణ పోలీసులు, సీపీ సజ్జనార్ కృషిని పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కొనియాడారు. ఇది తెలుగు చిత్ర పరిశ్రమకే కాకుండా, యావత్ భారతీయ సినీ రంగానికి మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో సినీ ప్రముఖులు తాజాగా హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. చిరంజీవి, అక్కినేని నాగార్జున, ఎస్ఎస్ రాజమౌళి, దిల్ రాజు, సురేష్ బాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పైరసీని అరికట్టేందుకు కృషి చేస్తున్న హైదరాబాద్ పోలీసులను అభినందించారు. తెలంగాణ పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. పోలీసులకు సైతం సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం, నగర సీపీ సజ్జనార్ చేపట్టిన ఆపరేషన్ విజయవంత "డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం"

## మా ఫ్యామిలీలో ఒకరిని డిజిటల్ అరెస్ట్ చేశారు..



సినిమా పరిశ్రమకు పెను భూతమైన పైరసీని అరికట్టడంలో తెలంగాణ పోలీసులు సఫలమయ్యారు. ఐ-బొమ్మ నిర్వాహకుడి అరెస్ట్‌తో చిత్ర పరిశ్రమ ఊపిరి పీల్చుకుంది. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులు పోలీసుల కృషిని అభినందించారు. పైరసీ వెనుక పెద్ద ఇంటర్నేషనల్ రాకెట్ ఉందని, ఇది కేవలం రూ.20 కోట్ల డబ్బు కోసం కాదని, వేల కోట్లు దోచేసే ప్లాన్ ఉందని అక్కినేని నాగార్జున ఆందోళన వ్యక్తం చేశారు. సినిమాలు ఫ్రీగా చూస్తున్నామని అనుకోవద్దని, దాని వెనుక ఉన్న పెద్ద మోసాన్ని గమనించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సినీ ఇండస్ట్రీకి పెను భూతంలా మారిన పైరసీని అరికట్టడానికి తెలంగాణ పోలీసులు ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తున్నారు. ఐ-బొమ్మ నిర్వాహకుడి అరెస్ట్‌తో చిత్ర పరిశ్రమ ఊపిరి పీల్చుకుంది. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో మీడియా సమావేశం నిర్వహించారు. చిరంజీవి, అక్కినేని నాగార్జున, ఎస్ఎస్ రాజమౌళి, దిల్ రాజు, సురేష్ బాబు వంటి పలువురు సినీ ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైరసీని అరికట్టేందుకు తెలంగాణ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని నాగార్జున అన్నారు. "తెలంగాణ, హైదరాబాద్ పోలీసులకు అభినందనలు. పైరసీ కారణంగా తెలుగు ఇండస్ట్రీ మాత్రమే కాదు, మిగతా చిత్ర ,పరిశ్రమలు కూడా ఇబ్బందులు పడుతున్నాయి. ఐ-బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడుని అరెస్ట్ చేసిన తర్వాత చెన్నై నుంచి నా స్నేహితుడు ఫోన్ చేసి ఇక్కడ మేం చేయలేనిది అక్కడ మీరు చేశారన్నాడు. ఈ నిందితులు కేవలం రూ.20 కోట్ల కోసం ఇదంతా చేయడం లేదు. పైరసీ వెనుక పెద్ద ఇంటర్నేషనల్ రాకెట్ ఉంది. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా వారి దగ్గరకు చేరింది. మా ఫ్యామిలీలో కూడా 6-7 నెలల ముందు ఇదే జరిగింది. మా ఫ్యామిలీ మెంబెర్ ఒకరిని సుమారు రెండు రోజులుపాటు డిజిటల్ అరెస్ట్ చేశారు. పోలీసులను సంప్రదించాం. కానీ వాళ్లు వెంటనే మాయమైపోయారు. ట్రేస్ చేయడం కూడా కుదరలేదు. అంత పగడ్బంధీగా ఉంటారు"

## చావు పుట్టుకల మధ్య భావోద్వేగాలు..



శివాజీ, నవదీప్, నందు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'దండోరా' చిత్రం టీజర్ విడుదలైంది. ఈ సినిమా పుట్టుక, చావు మధ్య మనిషి ఎదుర్కొనే సంఘర్షణ, సామాజిక స్పృహను కలిగించే అంశాలతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగితే జరిగే దౌర్జన్యకాండను తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వ్యంగ్యం, హాస్యం, భావోద్వేగాల కలయికతో ఆవిష్కరిస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల కానుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. మురళీకాంత్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. 'కలర్ ఫోటో', 'బెదురులంక 2012' చిత్రాల నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ చిత్రాన్ని లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా సోమవారం ఈ మూవీ టీజర్‌ను చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. 'దండోరా' టీజర్‌లోకి వెళ్తే, ప్రేయసితో ప్రేమికుడు మాట్లాడుతూ ఆమెను ముద్దు పెట్టుకుంటానని అంటాడు. 'ఏం చేద్దామనుకుంటున్నావ్.. పిచ్చిపిచ్చిగా ఉందా' అంటూ ఆ అమ్మాయి రివర్స్ అయ్యే సీన్ కామెడీగా ఉంటుంది. అలా మొదలైన టీజర్‌లో నెక్స్ట్ రెండు పాత్రలను పరిచయం చేశాడు. సర్పంచ్ పాత్రలో నవదీప్ నటించాడు. కూలింగ్ గ్లాసెస్ వేసుకుని అందరూ నమస్కారం పెడుతుంటే తను కూడా వారికి విష్ చేస్తూ దర్పంగా ఉండే పాత్రలో నవదీప్ కనిపించాడు. మరో పాత్రను పరిచయం చేశారు.. అందులో నటుడు శివాజీ కనిపించారు. 'హైదరాబాద్ పో..అమెరికా పో.. యాడికైనా బో.. చస్తే ఇడీకే తేవాలె' అని చెబుతుంటాడు.

## పైరసీ భూతం వదిలించింది..



పైరసీ కారణంగా సినీ ఇండస్ట్రీ భారీ నష్టాలను ఎదుర్కొంటోందని మెగాస్టార్ చిరంజీవి ఆందోళన వ్యక్తం చేశారు. పైరసీ వల్ల సినిమా రంగం మాత్రమే కాదు, వేలాది సినీ కార్మికుల కుటుంబాలే నష్టపోతున్నాయని అన్నారు. గతంలో సీవీ ఆనంద్, ఇప్పుడు సజ్జనార్ సినిమా పైరసీ గ్యాంగ్‌లపై యుద్ధంలో అండగా నిలిచారని, తెలంగాణ పోలీసులు పెద్ద సాయం చేశారని చిత్తశుద్ధిగా ప్రశంసించారు. వేలాది మంది శ్రమను దోచుకుంటున్న రవి లాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటే మాత్రమే ఇతరులు ఇలాంటి నేరాలకు భయపడతారని చెప్పారు. ఐబొమ్మ అనే పైరసీ వెబ్‌సైట్‌తో భారతీయ సినీ పరిశ్రమని వణికించిన ఇమ్మడి రవిని రెండ్రోజుల క్రితం హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అతడి నుంచి లాగిన్ వివరాలు సేకరించిన పోలీసులు రవితోనే ఐబొమ్మ వెబ్‌సైట్‌ని బ్లాక్ చేయించారు. అతడి బ్యాంక్ అకౌంట్లలోని రూ.3కోట్లకు పైగా నగదును సీజ్ చేయడంతో పాటు వందలాది హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు రవిని న్యాయస్థానంలో హాజరుపరకగా 14 రోజుల రిమాండ్ విధించారు. రవి అరెస్టుతో తెలుగు సినీ ఇండస్ట్రీ ఊపిరి పీల్చుకుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో చిరంజీవి , నాగార్జున రాజమౌళి, సురేష్‌బాబు, దిల్ రాజు వంటి సినీ ప్రముఖులు కూడా పాల్గొన్నారు.